

కళ్ళు నులుపుకొంటో మెట్లు దిగుతూనే తలెత్తి తుళ్ళిపడి నిలబడిపోయాను ఆచేతనంగా.

కోమలి ఓ పక్కకి ఒదిగి వుంది, నాకు దారి చేస్తూ. దించిన తల ఎత్తలేదు. నావేపు చూడడానికి ప్రయత్నం చెయ్యలేదు. బంగారం రంగు చుక్కల చీరె, ఎర్రటి కెంపు రవికెలోంచి ఆమె తెల్లటి వొళ్ళు ఝళ్ళు మనిపిస్తున్నది. పెదవులు సిగ్గుతో, బిడియంతో కంపిస్తున్నాయి. నే నలాగే నిలబడిపోవడం చూసి గాభరా పడ్డట్టుంది. గ్రహించి ఎదురుగ్గావున్న రాధాకృష్ణులవేపు చూస్తూ—

"ఎప్పు డొచ్చావు?" అన్నా.

"నిన్న—" నూతిలో గొంతులా విన్పించింది. కాని ఆ కంఠంలోని మాధుర్యం ఎక్కడికి పోతుంది?

"అతను?"

"రాలేదు"

"ఉంటావా?"

"పండుగ వెళ్ళేవరకూ"

"అమ్మకు కన్పించావా?"

"వూ"

"మళ్ళీ కన్పిస్తావా—ఎప్పుడన్నా"

"ఏం?"

"జవాబు తెలీదా నీకు—సరే, అవసర మని పిస్తేనే" అంటూ దిగిపోయాను. నేను స్నానం చేసి వచ్చేవరకూ ఆమె అలానే నిలబడివుండడం గమనించాను. మరింకేమీ చెప్పకుండానే మేడ మీదికి వెళ్ళిపోయాను.

భోజనం చేస్తూండగా అమ్మ అన్నది:

"కోమలి వచ్చిందిరా—అత్తవారింటినుంచి"

తల వొంచుకునే భోజనం చేస్తున్నాడు.

"పాపం! బాగా చిక్కిపోయింది"

"..........."

"భర్త సరిగ్గా చూడటం లేదట—తెలుసా?"

"తెలీదు"

'నీకు కన్పించిందా?"

"వూ" అన్నాను. ఇంకా ఏవేవో చెప్పుకుపోతోంది అమ్మ. కాని అవేవీ వినదల్చుకోలేదు నేను. నాకు సంబంధించని వ్యక్తి విషయాల్తో నాకేం సంబంధం?

## శ్రీ గొల్లపూడి మారుతీరావు

మర్నాటి ఉదయం పళ్ళు తోముకొంటున్నాను పెరట్లో గన్నేరు చెట్టు మొదటికి చేరబడి. అక్కణ్ణుంచి వాళ్ళ పెరడు బాగా కన్పిస్తుంది. అవతలి వేపు డిశెంబరు పువ్వు చెట్టుకి నీళ్ళు పోస్తోంది కోమలి. ఆరేళ్ళ గోపీ గొప్పు తవ్వుకున్నాడు. అక్కడికి వెళ్ళి నిలబడ్డా.

"బాగా చిక్కిపోయావట—అమ్మ చెప్పింది" అన్నా మెల్లిగా.

తుళ్ళి పడింది కోమలి. పైట సవరించుకు దూరంగా నిలబడ్డది.

"మీకు కన్పించటంలా?"

"ఏమో?—భర్తని "మీరు" అంటే చాలు. నన్ను "నువ్వు" అను. ఏం?" మాట్లాడలేదు—ఏదో తెలియని ఆందోళన పడుతోంది కోమలి.

"ఎవరైనా చూస్తారని భయమా?"

"కాదు"—మెల్లిగా అంది—

"భర్త సరిగ్గా చూడటం లేదట—నిజమా?"

ఆమె చటుక్కున ముఖం ఎత్తింది. ఆ ముఖంలో ఎంత ఆశ్చర్యం ద్యోతకమయిందో చెప్పలేను.

"అమ్మ అన్నది"

"ఆ ప్రశ్న నువ్వు అడక్కూడదు—" అంది తల వొంచుకునే.

"సరే" అని వచ్చేశాను.

ఒక్కటి మాత్రం తెల్సింది. నానుంచి దూరంగా ఉండాలని కోరుతూంది కోమలి. మాట్లాడడానికి—తర్వాత—యింకే ప్రయత్నమూ చెయ్యలేదు నేను.

★

ఆరేళ్ళ క్రిందట ఒకనాటి అర్ధరాత్రి ఆ గన్నేరు చెట్టు నీడలోనే కూర్చొన్నాం యిద్దర మూను.

ఆమె నా ప్రక్క వుంది. ఆమె చెయ్యి నా చేతిలో—

"నాకు పెళ్ళి ప్రయత్నాలు చెయ్యబోతున్నారటగా?"

"అలా అనే విన్నాను"

"ఇష్టపడ్డావా?"

"ఏం చేయమంటావ్?"

"వద్దను"

"అన్నాక?"

నేను జవాబు చెప్పలేకపోయాను ఆ ప్రశ్నకు. ఎంత బరువు వుందని?—తన జీవితాన్ని ఏం చేయమంటా వన్న ప్రశ్నకు ఏమని చెప్పేది?—అప్పుడింకా మా నాన్నగారి చేతుల్లోనే వున్నాను.

"అయితే ఒప్పుకుంటా వన్నమాట"

"తప్పకుండా"—స్పష్టంగా అంది. ఆ కంఠంలో ఏదో బాధ కన్పిస్తూనే వుంది.

"ఎందు కింత తెగిస్తున్నావ్?"

మాట్లాడలేదు. అప్పుడే జారిన పువ్వుని చేతిలోకి తీసుకొంది.

"నన్ను ప్రేమించడం లేదా?"

"నా నోటంట వినాలని వుందా?"

"పోనీ, మరోసారి"

"ప్రేమించానని అంటే?"

"చాలు. తృప్తి"

"అంతేనా?"

"మరి?"

"నేను నీ దాన్ని కానక్కర్లేదా?"

"ఎలా?"

"ఎక్కడికన్నా పారిపోదాం—"

తుళ్ళిపడ్డాను. "అంత పని...."

"ధైర్యం లేదా?"

మాట్లాడలేదు నేను.

నా వొళ్ళో తల పెట్టుకు ఏడ్చింది కోమలి.

"ఎక్కడికీ పోనియ్యను నిన్ను. నువ్వూ, నీ శరీరం—నీ జీవితం—నాది" అని గట్టిగా గుండెకు అదుముకున్నాను ఆమెను—

దూరంగా అరిచిన కోయిలా—దగ్గర్లో రొద చేసిన పిల్లగాలీ మాకు సాక్ష్యం—

★


మరో ఆరు నెలలకి కోమలికి పెళ్ళయిపోయింది.

ఆమెకు నామీద నమ్మకం నశించింది. నేను అసహాయుణ్ణీ, అసమర్థుణ్ణీ అని తెలుసుకొంది. ఇంకెవర్నో పెళ్ళి చేసుకొంది.

మర్నాడు పెళ్ళనగా నా గదిలోకి వచ్చింది. ఏడ్చినట్టు నా కళ్ళే చెబుతున్నాయి. అయినా గంభీరంగా కూర్చొన్నాను.

ముఖం నిండా పసుపూ, మెడలో బంగారు నెక్లెసూ, ఆనాడే తలకు స్నానం చేసినట్టుంది. కురులన్నీ లేచి గాలికి ఆడుతున్నాయి. ఆమె పెద


సులేఖ
కలాలు
తృప్తికి, సర్వీసుకు




ఇండియాలో సోల్ డిస్ట్రిబ్యూటర్స్:
PENEMEN'S INDUSTRIAL SERVICES
Kandivli (Bombay 47)
12, Shamshet Street, Bombay-1.

వుల్ని చూశాను—వణుకుతున్నాయి. చెక్కిళ్ళు తెల్లబడ్డాయి. కాని ఆ కళ్ళను చూసే ధైర్యం నాకు లేదు.

"నీ కాళ్ళకు దండం పెట్టడానికి వచ్చా నివాళ" అంది మెల్లగా.

నా గుండె పగిలిపోయింది—

పుట్టి చచ్చిపోవడం, క్షయతో బాధపడ్డ భర్తకి రాత్రింబవళ్ళు సేవలు చేయడం—అత్తగారిని చనిపోయేవరకూ సాకటం—ఇన్ని చూసింది కోమలి. కాని నే నింకా మేడమీద నా గదిలో—తండ్రి గారి ఆజమాయిషీలో అరమోడ్పు కన్నులతో పే ఉన్నాను.

"ఊ"

"పోనీ"

"ఇంకేవీ అడగాలని లేదా?"

"ఏది అడిగేది?"




"నీ కున్నపాటి సౌహార్దం, మంచితనం ఆతనకు కలగాలని దీవించు" అంది వంగి నమస్కారం చేస్తూ.

మనస్సులో ఏమనుకున్నానో ఏమిటో, తలమీద చెయ్యి వేస్తూంటే కన్నీటి చుక్కలు టప టప రాలాయి.

★

ఇన్నాళ్ళ తర్వాత మళ్ళీ యివాళ కోమలిముందు నిలబడితే నే నెంతో చిన్నవాడి ననిపించింది. కొడుకు

పెద్దదయిన ట్టనిపించింది నాకు. కళ్ళు కొన్ని లోతుకి పోయాయి. శరీరంలో యింకా మెరుపు తగ్గలేదు. పువ్వు తొడిగిన లతలా వుంది.

వెళ్ళిపోయే రోజున మళ్ళీ ఓసారి కన్పించింది—

"అప్పటి నా దీవన ఫలించిందా?"

"ఏది?"

"నీ భర్త నాలాగా......"

ఆమె కళ్ళలో నీళ్ళు సుడులు తిరిగాయి.

"ఎప్పుడన్నా పాత విషయాల్ని తల్చుకు ఏడుస్తావా—అని అడుగు"

"అడిగితే?"

"గుండె పగిలేట్టు—అంటాను"

"అందువల్ల నాకేం లాభం?"

విచిత్రంగా నా ముఖంలోకి చూసింది—

"ఎంత మారిపోయావ్ నువ్వు?"

(మిగతా 58 వ పేజీలో)

# జవాబులు

[40 వ పేజీ తరువాయి]

**బి. పాప, అల్లిపురం**

కళ్ళతో చూసి, కాళ్ళతో మట్టేసినవి, నేను వీరి ప్రమదావనంలో పరిచయం చేస్తున్నా నంటారా? అవును. కాళ్ళకి తగిలేవీ, కళ్ళ కద్దుకో వలసినవీను!

**ఎమ్. సుభద్రాదేవి, హైదరాబాద్**

"రేడియో కొన్న కొత్తలో రోజూ పెద్ద పోట్లాట జరిగేది. ఉదయం ఏడు గంటలకి అమ్మ గారు మద్రాసులో జంత్ర సమ్మేళన్ పెట్టమనే వారు. మా తమ్ముడు సిలోన్. నాన్నగారూ అన్నలూ 'న్యూస్' అనేవారు. నాకు ఏమైనా యిష్టమే!"— అయితే, మీరు సుఖపడతారు. మా యింట్లో ఈమధ్య రేడియో వొట్టి అలంకార ప్రాయమై పోయింది. ఎవరికీ పెట్టే తీరిక ఉండటం లేదు. ఒక్క 'సర్దార్ పణిక్కర్' టాక్ మట్టుకు విన్నాం ఈమధ్య!

**ఎమ్. లత, పెద్దాపురం**

మీరంత తొందరగా నిరుత్సాహపడితే ఎలా? పెద్దక్క చదువు అయిపోయాక, మీరు చదువుకో వచ్చు—లేకపోతే ప్రయివేటుగా కట్టవచ్చు. పెద్ద పెద్ద ఉత్తరానికి చిన్న జవాబని అనుకోకండేం—స్థలం లేదు ఈసారి.

**ఇ. సత్యవతీదేవి, డెహరాడూన్**

"మొన్న 10 వ తారీఖున ఇక్కడికి 22 మైళ్ళ దూరంలో ఉన్న ముస్సోరీ వెళ్ళాము. మీరు ఈ పేరు వినే ఉంటారు. అసలు రైల్వే లైను డెహరాడూన్‌తో ఆఖరు. ఇక్కడనుంచి బస్సులో ముస్సోరీ వెళ్ళాలి. అంతా కూడా కొండలే. సముద్రమట్టానికి 8,000 వేలఅడుగులఎత్తులో ఉంది. సముద్ర మట్టానికి మా వూరు 2,000 అడుగుల ఎత్తుంది. ఇక్కడనుంచీ కూడా కొండలమీదనుంచే ప్రయాణం.

"ఆ రోజు బాగా మబ్బు పట్టింది. ఒక కొండ చుట్టూ తిరిగి ఇంకొక కొండమీదికి వెడుతుంది. ఒక్కొక్కసారి ఒక కొండమీదే లైన్లుగా ముందుకీ, వెనక్కీ వెడుతున్నట్లుగా ఉంటుంది. ఒక కొండ ఎక్కేసరికి కింద ఎన్ని మలుపులు తిరిగినదీ, ఎన్ని రోడ్లున్నదీ ముగ్గు పెట్టినట్టు కనబడుతాయి. కాని ఆ మేఘాల్లోకి వెడుతూంటే ఏ లోకంలోకో తేలిపోతున్నట్లు ఉంటుంది. ఉండుండి మేఘాలు లేకుండా క్లియరుగా అయిపోతుంది. మనం పైన ఉంటే మేఘాలు చాలా కిందికి ఉంటాయి. ఇదే మాదిరిగా వెడుతూంది బస్సు.

"అక్కడ ఇళ్ళన్నీ కూడా ఒక లైనులో ఉండవు. రెండు ఇళ్ళు కూడా సమానంగా ఉండవు. ఒకవైపు ఇంటికి రోడ్డు లెవిలు ఉంటుంది. ఇంకొకవైపు క్రిందనుంచి మెట్లు ఉంటాయి. ఇక్కడ మేడలు పైన ఒకలాగే, క్రిందా ఒకలాగే ఉంటాయి. ప్రతి మేడకీ కూడా గాజు తలుపులే ఉన్నాయి. మామూలుగా మనకి కర్ర తలుపులు ఉంటాయి. కాని అల్లా ఎందుకున్నాయంటే, తరుచు మేఘాలు వస్తూ ఉంటాయి. అప్పుడు తలుపులు వేసుకోకపోతే లోపలికి వచ్చి ఇల్లంతా తడిసిపోతుంది. బట్టలు అన్నీ కూడా తడిసిపోతాయి. ఈ కారణంచేత గాజు తలుపులైతే తలుపులు వేసుకున్నా వెలుతురుంటుంది. మేఘాలు రావు.

"మేము అక్కడికి వెళ్ళిన రోజు కొద్దిగా అక్కడక్కడ మేఘాలు అడ్డుకున్నాయి. కాని రాత్రికి బాగా వర్షం వచ్చేసింది. ఆ మర్నాడంతా కూడా విపరీతంగా చలి, వర్షం ఉంది. కాని మేఘాలు మనమీదికి వస్తుంటే ఏదో చెప్పలేని ఆనందం కలిగింది. మనం ఉండే మేడ, అందులో మనం తప్పించి ఒక చెట్టు కాని, మనిషి కాని, ఇల్లు కాని, ఏదీ కూడా కనుపించలేదు. అప్పుడు నాకు ఆకాశంలో తేలిపోతున్నామా అనిపించింది. అటువంటి సంతోషం నా జీవితంలో పొంది ఉండనేమో అని పిస్తుంది. మా రెండవ అబ్బాయికి ఏణర్ధం. వాడు ఎంత సరదాగా ఆడుకున్నాడో, వాడి సంతోషం చూడాల్సిందే. ఆ మేఘాలు మనమీదికి వస్తుంటే, వాన లేకుండా, లోపల ఉన్నా కూడా మనమీద సన్నని జల్లు పడుతూంటే ఎంత హాయిగా ఉందో మాటల్లో చెప్పలేను.

"అక్కడ చలికాలంలో ఇళ్ళు చవగ్గానే ఉంటాయి. సమ్మరులో 100 రూ. ఇల్లు, 500 రూ. తీసుకుంటారట. నవంబరు, డిసెంబరుతో స్నో పాల్సు చూడ్డానికి వెడదామని ఉంది. అటువంటి ఆనందకరమైన విషయాలు మనం చూస్తున్నప్పుడు మన ఆప్తులు ఎవరైనా చూడా లనిపిస్తుంది.

"మా పుట్టింట్లో మొల్ల పందిరి ఉంది. సన్న జాజులకన్నా కొంచెం లావుగా పొడుగ్గా ఉంటాయి. చిన్న పందిరి. కాని ఎన్నో మొగ్గలు పూసేది. అవి చూసినప్పుడల్లా మీరు జ్ఞాపకం వచ్చేవారు. మరి ఎందుకు జ్ఞాపకం వచ్చేవారో తెలియదు."

ఇప్పు డీ మేఘ మాలికల మధ్య నా మాట ఎటున్నా పతితలు జ్ఞాపకం వచ్చారు—అది చాలు. ఇంత చక్కటి ఉత్తరాలు రాయగల మీరు—నా ఉత్తరాలు బావుండవా?—అని అడగటం సాహసమే!

# పాప పిల్లి

[31 వ పేజీ తరువాయి]

(అబ్బాయి పెద్ద నిట్టూర్పు విడిచి, కుర్చీలో వెళ్లి కూర్చొంటాడు. కొద్ది క్షణాల్లో పాప వస్తుంది.

పా: నువ్వు పాస్ అయితే నాకే మిస్తావు?

అ: ఏమియ్యాలేం?

పా: బలే, నాకు ఏం చెప్తావు? ఒక చిన్న కుక్క పిల్లను, నీ స్నేహితుడి ఇంట్లోంచి—

అ: మీ అమ్మ కుక్కను పెంచనిస్తుందేం?

పా: ఎందుకు పెంచనివ్వదూ? అందరిళ్ళల్లో కుక్క లుంటాయి గదా, మనింట్లో ఉంటే ఏం? అమ్మ వద్దంటే మాత్రం వినే దెవరు?

అ: అయితే అడుగుతా నుండు నా స్నేహితుణ్ణి. ఇప్పటికే అన్ని పిల్లల్ని ఎవరికైనా యిచ్చేసేడేమో.

పా: ఇంకా రెండున్నాయి. [illegible]లు మంచి వచ్చేటప్పుడు రోజూ చూస్తు[illegible].

అ: అవునే, దర్జీ వచ్చాడెందుకే?

పా: బలే, నా పుట్టిన రోజు రావటంలే? నాకు ఫ్రాక్ కుట్టడానికి గుడ్డ తీసికెళ్లాడు. ఈసారి నా స్నేహితుల్ని ఎంతో మందిని పిలుస్తాను. నాకెన్ని వస్తువులు వస్తాయో నీకు తెలుసా, అన్నయ్యా?

అ: నువ్వు ప్రెజెంట్స్ కోసమే నీ పుట్టిన రోజు చేసుకొంటా వనుకొంటాను.

పా: అవును. లేకపోతే మరెందుకు పుట్టినరోజు చేసుకొంటారు? ప్రజెంట్లు దొరక్కపోతే, పూరి కేనే అందర్నీ పిలిస్తే సరిపోతుంది. దానికి పుట్టిన రోజంటం ఎందుకు?

అ: కానీ, నేను చిన్నప్పటి నుంచి గూడా పుట్టినరోజు చేసుకోలేదు.

పా: చేసుకొన్నా, నీకేవీ దొరికేవి కాదులే.

అ: ఎందుకని?

పా: నీ స్నేహితులంతా చినిగిన చొక్కాలు వేసు కొనేవాళ్లేగా. వాళ్లు నీకు ప్రజెంట్లు గూడా తెస్తారూ?

(సశేషం)

# ఆద్యంతాలు

[21 వ పేజీ తరువాయి]

"కాలం అలాంటిది"

"అంతేనా?"

"నా మార్పుల్ని సరిదిద్దేందుకు నువ్వు లేవు"

"ఇంకా?"

"నువ్వు లేవనే బాధ"

"నిజంగా వుందా?"

"ఉందేమో?—లేకపోతే యిలా నిరిష్టంగా ఎలా వుండిపోతాను?—రాత్రీ పగలూ యిదే ఆలోచన"

క్షణకాలం మాట్లాడలేదు కోమలి.

"మరి నే వెళ్ళేదా?"

"నిజంగా ఆ ప్రశ్న నన్నడగాలా?—దాని జవాబు సిద్ధం చేసుకునే వచ్చావ్ నువ్వు"

"సూటిగా మాట్లాడలేవా నువ్వు?"

"క్షేమంగా వెళ్ళిరా—సరా?"

ముఖం కప్పుకొని ఏడుస్తూ వెళ్ళిపోయింది కోమలి.

మరో ఆరు నెలలకి తిరిగి వచ్చింది—

భర్త పోయాడని—అమ్మ చెప్పగా విన్నాను.

ఎప్పుడన్నా గన్నేరు చెట్టు నీడలో నిలబడితే కోమలి కన్పిస్తుంది—గాలిలో రెప రెప లాడే ఆకులా, మోడువోయిన వృక్షంలా—

జీవితంలో మొదలూ, తుదీ చూసిన కోమలి—నా జీవితాని కింకా మొదలే లేదు? ★